క్లుప్తంగా

జీవాలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి : కలెక్టర్



చొల్లేరులో వ్యాక్సిన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

యాదగిరిగుట్ట రూరల్: జీవాలకు వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండలంలోని చొల్లేరు గ్రామంలో బ్లూటింగ్ వ్యాక్సినేషన్ ప్రక్రియను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గొర్రెల కాపరి లక్ష్మయ్యతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పశువైద్యాధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో వంగపల్లి పశువైద్యాధికారి పీ.శ్రీకాంత్, చొల్లేరు పశువైద్యాధికారి వై.క్రాంతి రేఖ, రైతులు గవ్వల లక్ష్మయ్య, శ్రీశైలం, మల్లయ్య, స్వామి, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం : ఏసీపీ



మాట్లాడుతున్న ఏసీపీ మధుసూదన్‌రెడ్డి

రామన్నపేట : సైబర్ నేరాలపట్ల అప్రమత్తత అవసరమని చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోగారం గ్రామంలో సైబర్ నేరాలు, బెట్టింగ్‌యాప్‌లు, ఓటీపీ మోసాలు, డ్రగ్స్, గంజాయి వాడకంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ డి.నాగరాజు, మాజీ సర్పంచ్ గంపల రామచంద్రారెడ్డి, కూనూరు సాయికుమార్, బలరాం, మద్దెపురి ఐలయ్య, హరిప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, స్టడీ చైర్లు పంపిణీ



దాత అందజేసిన పరీక్ష ప్యాడ్లు, స్టడీ చైర్స్‌తో విద్యార్థులు

గుండాల : మండలంలోని సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం ఆ పాఠశాల పూర్వ విద్యార్థి కొత్తోజు రోజారాణి ఆమె తండ్రి కొత్తోజు నర్సింహా చారి జ్ఞాపకార్థం స్టడీ చైర్లు, పరీక్ష ప్యాడ్లు, పాఠశాలకు సౌండ్ బాక్స్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఉపాధ్యాయులు గిరివర్ధన్, వెంకట్‌రామ్‌రెడ్డి, హేమలత, సుధారాణి, వెంకటేష్, భానుప్రకాష్, సాయి శశాంక్‌తో పాటు దుడుక ఉప్పలయ్య, అశోక్, నర్సింహ, ఉప్పలయ్య, ఖాసీమ్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



యాలాద్రి, సీఐ

ఆలేరు: ఆలేరు సీఐగా యాలాద్రి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన కొండల్ రావు బదిలీపై వెళ్లారు. రాచకొండ కమిషనరేట్‌లో స్పెషల్ బ్రాంచ్‌లో సీఐగా పని చేస్తున్న యాలాద్రిని ఇక్కడకు బదిలీ వచ్చారు. కాగా బాధ్యతలు స్వీకరించిన సీఐకి ఎస్‌ఐ వినయ్, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రీన్ బోర్డు బహూకరణ

అడ్డగూడూరు : మండలంలోని చిర్రగూడూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన శీల కుమార్(కానిస్టేబుల్) రెండు గ్రీన్ బోర్డులను శుక్రవారం బహూకరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవసరి నవీన్, ఉపాధ్యాయుడు చుక్క లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చాలని నిరసన

వలిగొండ : మండలకేంద్రంలోని సుంకిశాల గ్రామానికి వెళ్లే రోడ్డులో ఏర్పడిన గుంతలను పూడ్చాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ సుంకిశాల రోడ్డులోని కమాన్ వద్ద ఏర్పడిన గుంతలతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూర శ్రీనివాస్, గర్దాసు నరసింహ,కొండే కిష్టయ్య, బత్తిని రవీందర్, కొండూరు సత్తయ్య,శీలం ఇందిర,వేముల లక్ష్మయ్య , ధ్యానబోయిన యాదగిరి, ఆలకుంట్ల నరసింహ, కొమ్ము స్వామి, రేగు ఇస్తారి, మైసొల్ల నరేందర్, చేగురి రాములు, అండాలు, ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని వినతి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రానికి స్థలం కేటాయించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మాజీ ఎంపీటీసీ శంకరయ్య, షేక్ కైసర్, మంచాల యేసు, శ్రవణ్‌కుమార్, బక్క తట్ల వెంకటేశం, యాదగిరి, నాతి లక్ష్మణ్, జంగయ్య, దశరథ తదితరులు పాల్గొన్నారు.

పల్లెకు రాని పల్లెవెలుగు

- గ్రామాలకు దూరమైన ఆర్టీసీ సర్వీసులు
- పల్లెవాసులకు ప్రైవేటు వాహనాలే దిక్కు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ప్రజలు



ఆటోలో ప్రమాదకరంగా ప్రయాణం చేస్తున్న విద్యార్థులు

రామన్నపేట : పల్లె వెలుగు పేరుతో ఆర్టీసీ అందిస్తున్న సేవలు ప్రస్తుతం కొన్ని గ్రామాలకే పరిమితమయ్యాయి. మండలంలోని అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్సులు మాత్రం రావడం లేదు. దీంతో ప్రజలు, విద్యార్థులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి రామన్నపేట మండలకేంద్రానికి నార్కట్‌పల్లి డిపో నుంచి బస్సులు నడిచేవి. అమ్మనబోలు, లక్ష్మాపురం,వెల్లంకి, కక్కిరేణి రూట్లలో దాదాపు అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం ఉండేది. అయితే కరోనా తరువాత వెల్లంకి మినహా మిగతా గ్రామాలకు మండల కేంద్రం మీదుగా నడిచిన బస్సు సర్వీసులను నిలిపివేశారు. గత సంవత్సరం జూలై 4న అమ్మనబోలు మార్గంలో బస్సును పునరుద్ధరించినా కొద్దిరోజులు మాత్రమే నడిపి రోడ్డు బాగాలేదని, ఇరుకుగా ఉందని సాకులు చెబుతూ బస్సును రద్దు చేశారు. ఇటీవల కక్కిరేణి రూట్లో ఉదయం, సాయంత్రం బస్సును నడిపిస్తున్నారు. లక్ష్మాపురం రూట్లో హయత్‌నగర్ డిపోకు చెందిన నైట్‌హాల్ట్ బస్సు నడుస్తుంది. అయితే ఈ బస్సు విద్యార్థులకు పెద్దగా ఉపయోగపడడం లేదు.

పదకొండు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు..

అమ్మనబోలు, లక్ష్మాపురం రూట్లలో ఆర్టీసీ బస్సులు లేక పదకొండు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆయా గ్రామాలకు చెందిన వందల మంది విద్యార్థులు ఇంటర్, డిగ్రీ, బీటెక్ చదువుల నిమిత్తం మండల కేంద్రానికి రాక పోకలు సాగిస్తున్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఆటో నిండే వరకు కదలకపోవడంతో సరైన సమయానికి పాఠశాలలకు, కళాశాలలకు చేరుకోవడం లేదని వాపోతున్నారు. మండల కేంద్రానికి వచ్చి పోవడానికి దగ్గరి గ్రామాల విద్యార్థులకు రోజూ రూ. 40లు, దూరం గ్రామాల వారికి రూ.60లు చార్జీలు అవుతుండడంతో డబ్బులు వెసులుబాటు కాని రోజు ఇంటివద్దనే ఉండాల్సి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్తున్నా.. ప్రమాదం అని తెలిసినా గత్యంతరం లేక ప్రజలు ఆటోలలోనే రాకపోకలు సాగిస్తున్నారు. అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి గ్రామాలకు రద్దు చేసిన పల్లె సర్వీసులను పునరుద్ధరించాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం



ఎన్నారం నుంచి రామన్నపేటకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బంది పడుతున్నాం. రోజూ ఆటోలో కాలేజీకి వెళ్తున్నాం. రూ. 60లు చార్జీ అవుతుంది. ఒక్కోసారి డబ్బులు లేకుంటే కాలేజీ మానుకోవాల్సి వస్తుంది. గత ఏడాది కొద్ది రోజులు పాటు బస్సును వచ్చింది. ఎందుకో తెలియదు ఆ బస్సును రద్దు చేశారు. గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నాం.

– ఆర్ ప్రణతి, ఎన్నారం, ఇంటర్ విద్యార్థి

బస్సు సౌకర్యం కల్పించాలి



రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాను. బస్సు లేక ఆటోలలో వెళ్తున్నాం. బస్సు సౌకర్యం ఉంటే కాలేజీలో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. రోజూ చార్జీలు పెట్టుకొని పోవాలంటే ఇబ్బందిగా ఉంది. సమయానికి ఆటోలు రావు ఒక్కోసారి తరగతులు మిస్ అవుతున్నాం. గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నాం.

– డి.రంజిత్ పల్లివాడ ఇంటర్ విద్యార్థి

పట్టించుకోవడం లేదు



మండలంలోని అమ్మనబోలు, లక్ష్మాపురం రూట్లలో బస్సులను నడిపించాలని చాలా సార్లు అధికారులను కోరాం. ఆందోళనలు నిర్వహించాం. అధికారులు లాభాల గురించి ఆలోచిస్తున్నారే తప్పా పేద విద్యార్థుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ కళాశాలకు వెళ్లే పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నాం.

– బొడ్డుపల్లి వెంకటేశం, సీపీఎం మండలకార్యదర్శి

ప్రతీ ఎకరాకు సాగు నీరందిస్తాం: ప్రభుత్వ విప్



బునాదిగాని కాల్వను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



వేముల ఉపేందర్-అరుణ దంపతులకు పట్టు వస్త్రాలు, మేకపోతు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఆత్మకూరు(ఎం): ఆలేరు నియోజక వర్గంలో ప్రతీ ఎకరాకు సాగు నీరందిస్తామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పోసానికుంట వద్ద బునాదిగాని కాల్వ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కాల్వ నిర్మాణ పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 266కోట్లను మంజూరు చేసిందన్నారు. బునాదిగానికాల్వ సాగు నీటితో 20వేల ఎకరాలకు పైబడి సాగయ్యే అవకాశం ఉందని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఈ ప్రాంతం ఎడారిగా మారిందన్నారు. అనంతరం తిమ్మాపురంలో పూర్తయిన వేముల ఉపేందర్-అరుణ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఇచ్చిన మాట ప్రకారం గృహ ప్రవేశం చేసిన దంపతులకు పట్టు వస్త్రాలు, మేకపోతును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐబీ డీఈ బాలకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర రెడ్డి, తహసీల్దార్ వి. లావణ్య, ఎంపీడీఓ రాములు నాయక్, హౌసింగ్ ఏఈ రవిచంద్ర, డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు ముద్దసాని సిద్దులు, బత్తిని ఉప్పలయ్య, కట్టెకోల హన్మంతు గౌడ్, అనిల్‌కుమార్, వెంకటేశ్వర్లు, మహేష్, పంచాయతీ కార్యదర్శి జనరంజన్ పాల్గొన్నారు.

హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూలుస్తున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న చంద్రశేఖర్

భువనగిరి : ప్రభుత్వం హైడ్రా పేరుతో పేదలల ఇళ్లు కూలుస్తుందని బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి వరంగల్‌కు వెళ్తున్న ఆయనకు పట్టణంలోని బైపాస్‌రోడ్డు మార్గంలో గల వివేరా హోటల్స్ వద్ద స్థానిక నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. ఆయనను పార్టీ జిల్లా అధ్యక్షుడు అశోక్, మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్ సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ, పట్టణకమిటీ అధ్యక్షుడు బలరాం, నాయకులు పట్నం శ్రీనివాస్, శ్యాంసుందర్‌రెడ్డి, సుర్వి శ్రీనివాస్, ఏలె చంద్రశేఖర్, చంద్రశేఖర్‌రెడ్డి, యాదిరెడ్డి, సురేష్‌రెడ్డి, శ్రీశైలం,మహమూద్, కోటేష్, కృష్ణచారి, ఉడుత భాస్కర్,సతీష్ పాల్గొన్నారు.

ఆలయాల్లో కుంకుమార్చన పూజలు



భువనగిరి : కన్యకాపరమేశ్వరీ ఆలయంలో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు



శ్రీ మురళీ కృష్ణదేవాలయంలో..

భువనగిరి : శ్రావణ మాసం సందర్భంగా పట్టణంలో పలు ఆలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో అమ్మవారిని శాకంబరీగా అలంకరించారు. అనంతరం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వహకులు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీ మురళీ కృష్ణ దేవాలయంలో..

పట్టణంలోని శ్రీ మురళీ కృష్ణ దేవాలయంలో శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా ఆలయంలో మూలవిరాట్‌కు అభిషేకాలు, పట్టు వస్త్రాల అలంకరణ, అమ్మవారిని పసుపు కొమ్ముల తో అలంకరించారు. సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ సభ్యులు పసుపునూరి మనోహర్, గంగం యాదగిరిరెడ్డి, బోక్క మాదవరెడ్డి, సోమచంద్రగుప్త, భక్తులు పాల్గొన్నారు.

ఓలేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో..

భువనగిరి మండలంలోని అనాజీపురం గ్రామ పరిధిలోని శ్రీ ఓలేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో శుక్రవారం స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు గిరిప్రదక్షిణ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకాలు, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మల్లయ్య, పోశాలు,అశోక్, శ్రీశైలం,నరసింహ, భక్తులు పాల్గొన్నారు.

కుమ్మరులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



చౌటుప్పల్ : నూతన కమిటీని సన్మానిస్తున్న జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్

చౌటుప్పల్ : కుమ్మరులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కుమ్మరుల సంఘం జిల్లా అధ్యక్షుడు దరిపల్లి ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో కుమ్మరుల సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలన్నారు. కుమ్మరులు రాజకీయంగా చైతన్యవంతంగా ఉండాలన్నారు. అనంతరం మండల నూతన అడహక్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా సిలువేరు శ్రీనివాస్, కో-కన్వీనర్‌లుగా సిలువేరు వెంకటేష్, తాడూరి వెంకటేష్, సభ్యులుగా తీగుళ్ల నర్సింహ, కొర్పూరి లింగయ్య, బొడ్డుపల్లి మల్లేష్, పోలేపల్లి ముత్యాలు, సిలువేరు నరేష్, రాదారపు జంగయ్యలను ఎన్నుకున్నారు. సమావేశంలో తాడూరి శిరీషపరమేష్, ఓరుగంటి గోపాల్, తీగుల్ల చంద్రయ్య, మల్కాజిగిరి కృష్ణ, జంగయ్య, నరసింహ, వెంకటేష్, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కుమ్మర కులస్తులు అన్నిరంగాల్లో రాణించాలి

సంస్థాన్ నారాయణపురం : కుమ్మర కులస్తులు అన్నిరంగాల్లో రాణించాలని శాలివాహన సంఘం జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు మొల్ల విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా చిలువేరు శంకర్, కో-కన్వీనర్లుగా చిలువేరు సైదులు, ఖమ్మంపాటి లక్ష్మణ్, సభ్యులుగా మురుగంటి శ్రీనివాసులు, చిలువేరు యాదయ్య, గుడ్డుపల్లి సత్యనారాయణ, చిన్నస్వామిలను ఎన్నుకున్నారు. సమావేశంలో జి ల్లా కొ-కన్వీనర్ గోపాల్, ఆంజనేయులు, సత్యం, నర్సింహ, తెలంగాణ భిక్షం, అంజయ్య, సోమయ్య పాల్గొన్నారు.

నాగభూషణ్‌కు సన్మానం



సన్మానిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

భువనగిరిటౌన్ : రైస్ మిల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన పసుపునూరి నాగభూషణ్‌ను శుక్రవారం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు మంచి కంటి వెంకటేశం, అధ్యక్షులు కూరల జనార్దన్, మేనేజ్ చైర్మన్ జిల్లా వెంకటరమణ, జూలకంటి వెంకట్ నారాయణ, పెద్ది ధనుంజయ, గాదకృష్ణ, జూలూరు కిరణ్ ఉన్నారు.

హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని అరోమా కిచెన్ రెస్టారెంట్, లక్కారం గ్రామంలోని ఎల్లప్ప హోటల్‌ను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి తనిఖీ చేశారు. వంట గదులను పరిశీలించారు. వంట గదులను తరచుగా శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్‌ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

భూదాన్‌పోచంపల్లి : మహిళలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ కమీషనర్ డి. అంజన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న వందరోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం మెప్మా ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని పద్మశాలి సభావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. పథకాలను వినియోగించుకొని స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాజేశ్, మెప్మా పీడీ రమేశ్ బాబు, వార్డు అఫీసర్లు, ఆర్పీలు, మున్సిపల్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఫుడ్ ఫెస్టివల్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి

సబ్సిడీ యంత్ర పరికరాలకు నిధులు మంజూరు

యాదగిరిగుట్ట రూరల్: వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా 2025-26 సంవత్సరానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యాయని యా దగిరిగుట్ట మండల వ్యవసాయాధికారిణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పథకంలో భాగంగా యాదగిరిగుట్ట మండలానికి రూ. 7,26,000 మంజూరైనట్లు తెలిపారు. రైతులకు 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించనున్నట్లు తెలిపారు. యంత్ర పరికరాలలో రోటోవేటర్, బ్యాటరీ ఆపరేటెడ్, పవర్ నాప్‌సోక్ స్ప్రేయర్, సీడకమ్ ఫర్టిలైజర్ డ్రిల్, కల్టివేటర్, కెజ్ వీల్స్, పవర్ వీడల్, బ్రష్‌కటర్, పవర్ టిల్లర్, స్ట్రో బెలర్ పనిముట్లు ఉన్నాయని తెలిపారు. రైతులు ఆధార్, పట్టా పాస్ పుస్తకంతో పాటుగా, బ్యాంకు అకౌంట్, ఫొటోలను జతపరిచి వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో ఉద్యమించాలి



భువనగిరిటౌన్: కాచం కృష్ణమూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో భూపోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ. జహంగీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం సుందరయ్య భవన్‌లో భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కాచం కష్ణమూర్తి 19వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 'భూభారతి.. భూ సమస్యలను పరిష్కరిస్తుందా ' అనే అంశంపై చర్చా వేదిక కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్దన్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు, ఐలు జిల్లా అధ్యక్షుడు బొల్లెపల్లి కుమార్, బర్రె సుదర్శన్, గంగాదేవి సైదులు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నర్సింహ, కళ్లెపు అడివయ్య తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాటయోధుడు కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, కోట అశోక్, బుగ్గ లక్ష్మయ్య, అలీ, రజనీకాంత్, యాదగిరి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండలం తూర్పుగుడెం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో కాచం కృష్ణమూర్తి వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటేష్, చంద్రశేఖర్, మంగ నర్సింహులు, సత్యారాజయ్య, తులసయ్య, బాలరాజు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రామన్నపేట : తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య అన్నార. మండల కేంద్రంలో శుక్రవారం కాచం కృష్ణమూర్తి వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్, బోయిని ఆనంద్, కందుల హన్మంత్, బాలరాజు, నాగటి ఉపేందర్, విజయభాస్కర్, నరేందర్, సోములు, ఐలయ్య, లెనిన్, రశీద్, శ్రీనివాస్, సైదులు, గణేష్, శివ,జగత్, సత్యం, భిక్షం పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



సన్మానిస్తున్న నాయకులు

ఆలేరు : కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలానికి చెందిన పలువురు గౌడ సంఘం నాయకులు శుక్రవారం ఆయనను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజయ్య, మాజీ సర్పంచ్ సత్యారాజయ్య, మొరిగాడి చంద్రశేకర్,మిట్టపల్లి విజయ్, బొమ్మకంటి లక్ష్మినారాయణగౌడ్,దూడల రమేష్, కిష్టయ్యగౌడ్, మురళీగౌడ్, పల్లె నర్సయ్యగౌడ్ పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి

అడ్డగూడూరు : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని డీపీఓ సునంద రెడ్డి అన్నారు. శుక్రవారం అడ్డగూడూరు పంచాయతీ కార్యాలయాన్ని ఆమె సందర్శించి రికార్డులకు పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను, న ర్సరీలను పరిశీలించారు. ఆమె వెంట ఎంపీఓ ప్రేమలత, కార్యదర్శి నరేష్ ఉన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



మోత్కూరు : ర్యాలీలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు



గుండాలలో..

మోత్కూరు : తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీ.హెచ్.జ్యోతి అన్నారు. మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాగించాలని మండల వైద్యాధికారి హైమావతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షమీమ్, యాకుపాషాభేగం, వైద్య సిబ్బంది వనజ, కరుణ, వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సిబ్బంది, బాలింతలు, తల్లులు, ఆశాలు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన

భువనగిరిటౌన్ : కలెక్టర్ కార్యాలయ సముదాయంలో నిర్మిస్తున్న మహిళా శక్తి భవన నిర్మాణ పనులను శుక్రవారం సెర్ప్ డైరెక్టర్ నవీన్ కుమార్ పరిశీలించారు. త్వరితగతి పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట అడిషనల్ డీఆర్‌డీఓ సురేష్ , జంగారెడ్డి , సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ రవీందర్ రావు, సెర్ప్ డీపీఎం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులపై ఉద్యమాలు నిర్వహిస్తాం



జిల్లా కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు.

మోత్కూరు : జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులపై ఉద్యమాలు నిర్వహిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మోత్కూరులోని కేఆర్ భవన్‌లో సీపీఐ పట్టణ శాఖ, సివిల్ సప్లయ్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, బోయిని ఉప్పలయ్య, పులకరం మల్లేష్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి జంగ నర్సయ్య, పోచం కన్నయ్య, పెండెం వెంకటేశ్వర్లు, గొలుసుల యాదగిరి, కడమంచి వీరస్వామి, తాడూరు లక్ష్మినర్సయ్య, అశోక్, జీడయ్య, మచ్చగిరి, శ్రీను, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా కార్యదర్శికి సన్మానం

సీపీఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన మండలంలోని ముశిపట్ల గ్రామానికి చెందిన యానాల దామోదర రెడ్డిని శుక్రవారం మండలానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, కార్యదర్శి గజ్జి మల్లేష్, కొండా సోంమల్లు, పానుగుల్ల విష్ణు ఉన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్

సాక్షి ఎఫెక్ట్..

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఓంకార్ నగర్‌లో నెలకొన్న ఓల్టేజీ సమస్యలపై గురువారం సాక్షి దినపత్రికలో ఓంకార్ నగర్‌లో లో ఓల్టేజీ సమస్య అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ లో- ఓల్టేజీ సమస్యను పరిష్కరించారు.

నూతన కమిటీ ఎన్నిక

మోత్కూరు : ఎరుకల హక్కుల పోరాట సమితి మోత్కూరు మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా దేవసరి రాములు, అధ్యక్షుడిగా ఉండాటి కృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా దేవసరి రాములు, వనం ఆంజనేయులు, కోశాధికారిగా దేవసరి మచ్చగిరి, ఉప కోశాధికారిగా ఉంద్రాళ్ల అంజయ్య, ఉపాధ్యక్షులుగా దేవసరి అంజయ్య, బెల్లంకొండ స్వామి, సహాయ కార్యదర్శులుగా మానుపాటి సాయిలు, రుద్రాక్షి వెంకన్నలను ఎన్నుకున్నారు.

రోస్టర్ విధానంతో అన్యాయం

చౌటుప్పల్ : ఎస్సీ వర్గీకరణ రోస్టర్ విధానంతో మాలలకు అన్యాయం జరుగుతుందని మాల మహానాడు రాష్ట్ర నాయకుడు ఎడ్ల లింగస్వామి అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిన రోజును విద్రోహదినంగా పాటిస్తూ శుక్రవారం పట్టణ కేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. రోస్టర్ విధానాన్ని పునఃసమీక్షించాలని కోరుతూ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంగం నర్సింహ, రఘుపతి, దొడి యాదగిరి, గణేష్, వెంకటేశం, నాగరాజు, శివ, సాతిరి బానుచందర్ పాల్గొన్నారు.